తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 15 మార్చి 2025 | పేజీలు-15

## నేటి నుండి ఒంటి పూట బడులు ప్రారంభం



నర్వ మార్చి 14 ( ప్రజా జ్యోతి )

తెలంగాణ లో వేసవి తీవ్రత పెరుగుతోంది.విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒంటి పూట బడుల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.టైమింగ్స్ వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట బడులు - మిగతా15లో




## అబ్బుర పరిచే.......
# రాయుల నాటి దేవర గుళ్లు!!

ఆలయం వద్ద......6 అడుగుల్లోనే నీరు పుష్కలం విశేషం.

నాడు ఆచారాలను వదిలి తన కోవెలకే పరిమితమైన దేవరగుళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

అక్కడ వెలసిన కోవెల అతి ప్రాముఖ్యం.... 75 ఏళ్ళు గా ఎద్దుల పరస.

నల్లమడ మండలం ఇనుములవారిపల్లి లో... చిన్న గుట్టలో పవిత్ర కోవెల.







# అక్రమ నిర్మాణంపై చర్యలేవి..?

శేరిలింగంపల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జోరు

చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అధికారులు

ఫిర్యాదులు అందినా అటువైపు చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు

డెమొలిషన్ స్క్వాడ్, ఎస్టీఎఫ్ తో నో యూస్

అక్రమ నిర్మాణాలను కూల్చి, క్రిమినల్ కేసులు నమోదు చేయండి

15






## పండుగ రోజు కూడా రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

**- తెలంగాణ రాష్ట్ర NSUI నాయకుడు గొల్ల జాన్.**



ప్రజా జ్యోతి మార్చి 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి

ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్న. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దిష్టి బొమ్మను దహనం చేయడం మీకు ఎంతవరకు న్యాయం ఎందు కంటే గతంలో మీరు 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపిం చారు మరి అప్పుడు ప్రతి పక్ష నాయకులను సస్పెండ్ ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారు తెలంగాణ రాష్ట్రానికి తెలుసు అట్లాగే నియంత్రణ పాలన మీరు కొనసాగి ంచారు ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాం.. అట్లాగే ఈరోజు మీరు వేస్తున్న ఈ గంతులు ఆ పాటలు ఇటువంటి శాస్టల్ వల్లనే మిమ్మల్ని ప్రజలు ప్రభుత్వం నుండి బయటకు పడేశారు ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు ప్రతిపక్షం కాబట్టి ప్రజల సమస్యలను ప్రజాపాలన ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాలని ఇంకొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని అలాగే మిగతా మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదు ఖబర్దార్..

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ కిరణ్ పుట్టినరోజు వేడుకలు



ప్రజా జ్యోతి మార్చి 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి

130 డివిజన్ సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్ గారి గారి పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. అనం తరం హన్మాంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువ రెడ్డి, సత్తి రెడ్డి, నాగి రెడ్డి,భాస్కర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, యూసిఫ్, నాగేంద్ర,హరి, శ్యామ్, వెంకట్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంటివద్ద వైభవంగా హోలీ సంబురాలు



**- హోలీ వేడులలో తీన్మార్ నృత్యాలు చేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి ,MLA మర్రి రాజశేఖర్ రెడ్డి ..**

**- కుటుంబ సభ్యులు అభిమానులతో హోలీ వేడుకలలో పాల్గున్న మల్లారెడ్డి ,రాజశేఖర్ రెడ్డి**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ 14 (ప్రజా జ్యోతి ).

హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు . శు క్రవారం బోయిన్పల్లి లోని మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసం వద్ద టీంకు గౌడ్ అద్వర్యంలో వైభవంగా హోలీ సంబురాలు జరిగాయి ,ఉదయం ఆయనివాసం వద్దకు బ్యాండ్ బాజాలతో స్థానికులు అభిమానులు ,



మహిళలు పెదహ్ సంఖ్యలో చేరుకున్నారు ఈ వేడుకలలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఆయన సతీమణి కల్పన రెడ్డి ,కుమారుడు డాక్టర్ భద్రారెడ్డి, మల్కాజ్గిరి నియోజక వర్గం MLA మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమతా రెడ్డి కుటుంబసభ్యులు హోలీ వేడుకలలో ఫల్గుణి సందడి చేసారు ఈ సందర్భంగా మామ మల్లారెడ్డి అల్లుడు MLA రాజశేఖర్ రెడ్డికి రంగులు పూసి వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా మామ అల్లుదులు మాజీ మంత్రి మల్లారెడ్డి MLA మర్రి రాజశేఖర్ రెడ్డిలు చేసిన తీన్మార్ నృత్యాలు, మలరెడ్డి డప్పు వాయిస్తూ డాన్స్ చేయడం అందరిని విశేషముగా ఆకర్షించాయి, ఈ వేడుకలలో కంటోంమ్నెట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ TN శ్రీనివాస్ , అడ్వొకేట్ సులేమాన్, అరుణ యాదవ్ , బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బెల్టు షాపు పై పోలీసుల దాడులు మద్యం స్వాధీనం

**- మద్యం స్వాధీనం చేసుకుని సీజ్ చేసిన పోలీసులు**

యాచారం, మార్చి 14 (ప్రజాజ్యోతి):

బెల్ట్ షాపు నిర్వహణతో మద్యం విక్రయిస్తూ ఓ వ్యక్తి పోలీసులచే పట్టుబడ్డాడు. హోలీ పండుగ రోజున మద్యం షాపులు తెరిచి ఉండకూడదని అటు ప్రభుత్వం, ఇటు పోలీసు శాఖ నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసినా యధావిధిగా హోలీ పండుగ రోజు కూడా ఓ బెల్టు షాపు నిర్వాహకుడు మద్యం విక్రయించాడు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ్మలోనిగూడకు చెందిన రాములు (55) వృత్తిరీత్యా కిరాణా షాపు నిర్వహిస్తూ బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో రాములు అనుమతులు లేకుండానే బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం తెలుసుకొని ఎస్సై, పోలీసులు కిరాణా షాపుపై దాడి చేసి సోదాలు చేశారు. సోదాలో పలు మద్యం సీసాలు లభ్యమైనట్లు పేర్కొన్నారు.



లభ్యమైన వాటిలో ఇంపీరియల్ బ్లూ 750 ఎంఎల్ ఒక సీసా, కింగ్ ఫిషర్ బీర్లు 24 సీసాలు, రాయల్ స్టాగ్ 5 సీసాలు, ఐకాన్ క్యూ 4 సీసాలు ఉన్నాయని వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

తొగుట మార్చ్14 (ప్రజా జ్యోతి):

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని కొడకండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నుండి విడుదల చేస్తున్న నీటిని పరిశీలించడం జరిగింది.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు.. కెసిఆర్ హయాంలో కూడవెల్లి వాగు జీవనది గా మారిందని, నేడు ఎండిపోతుందన్నారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ప్రాజెక్టు లు, ప్రధాన కాలువలు పూర్తి చేసినా, వాటి లోకి నీళ్లు విడువడంలో పూర్తిగా విఫలమైందన్నారు..కెసిఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు లతో పాటు ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సారి అధికారం లోకి వొస్తే పూర్తి చేసే వారమన్నారు. ఎమ్మెల్యే గా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం లోని చిన్న కాలువలు పూర్తి చేసి చెరువు కుంటలు నింపి సస్యశ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయం లో సమీక్ష సమావేశం లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే అసెంబ్లీలో ప్రస్థావించడం జరిగిందని, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదన్నారు.. కూడవెల్లి వాగు వట్టిపోతుందని, నీళ్లు ఎక్కువ మొతాదు లో విడిచి నీళ్లు విడిచి ఆదుకోవాలని కోరారు.. గాంధమల కు



రెండు మాసాలుగా మల్లన్న సాగర్ నుండి నీటిని నిరంతరాయంగా విడుదల చేస్తున్నారని, కూడవెల్లి కి సైతం ఎక్కువ నీటిని విడుదల చేయాలని కోరారు.. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు దుబ్బాక నియోజకవర్గం లోని ఉప కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా లేకుండా పోయిందని విమర్శించారు..అసెంబ్లీ లో ప్రశ్నిస్తే ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయనీయమన్నారు. సమావేశం లో నాయకులు బండారు స్వామి గౌడ్, బిక్షపతి, కల్లెపు నరేష్ తదితరులు ఉన్నారు.

## ఆటపాటలతో "హెూలీ" వేడుకలు..గ్రామాల్లో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 14

వెల్దుర్తి కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి కామ దహనం గురువారం హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ, రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. ఆటపాటలతో చిందులు కూడా వేశారు. గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు చల్లుకున్నారు. అలాగే చిన్న, పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుంటూ ఆనందంగా గెంతులు వేశారు. గ్రామంలో జండా కడలి వద్ద యువకులు పెద్దఎత్తున అలాయ్ బలాయ్ తీసుకుంటూ రంగులు పూసు కుంటూ ఆనందకేళిని జరుపు కున్నారు. గ్రామంలో రంగుల అమ్మకాలు జోరుగా జరిగాయి.



# గొర్రె పిల్లలు సజీవ దహనం





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి):

ప్రమాదవశాత్తు 70 గొర్రె పిల్లలు మంటల్లో సజీవ దహనమైన సంఘటన ఊట్కూర్ మండల శివారులో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలానికి చెందిన కురువ ఐలప్ప,తిప్పన, బలరాం,జన్నప్ప కొండప్పలకు చెందిన 70 కి పైగా గొర్రె పిల్లలను చెట్ల కింద కంచెలో ఉంచి పెద్దవాటిని మేత కోసం కొద్ది దూరంలో గొర్రెల కాపరులు గొర్రెలను కాస్తుండగా, అదే సమయంలో కొద్ది దూరంలో నుండి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ వచ్చి గొర్రె పిల్లలను ఉంచినటువంటి చెట్ల కింద గొర్రె పిల్లల భద్రత కోసం వేసినటువంటి కంచె చుట్టూ ఉన్న పొదలకు మంటలు అంటుకోవడంతో కంచె లో ఉన్న 70కి పైగా గొర్రె పిల్లలు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు గొర్రెల కాపరులు కురువ ఐలప్ప,తిప్పన, బలరాం,జన్నప్ప కొండప్ప రోజువారీగా తమ గొర్రె పిల్లలను కంచలో ఉంచి యధావిధిగా గొర్రెలను మేత కోసం కాస్తుండగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అందరు చూస్తుండగానే తమ గొర్రె పిల్లలు మంటల్లో సజీవ దహనం అయ్యాయని ప్రమాదంలో కాలిపోయిన గొర్రెలకు సంబంధించి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## సిగ్గు సిగ్గు... సిగ్గు సిగ్గు...ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడం సిగ్గు, సిగ్గు..






**– డివిజన్ అధ్యక్షులు ఎరువ శంకరయ్య ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జగదిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్**

(ప్రజా జ్యోతి) మార్చి 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్లో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ గారి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగారు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి ఆదేశాల మేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహి స్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సూద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

పరిగి, మార్చి 14 (ప్రజాజ్యోతి):



పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఈ నెల 13 న పరిగి మండలం రంగంపల్లి వైపు నుండి పరిగి నడుచుకుంటూ వస్తుండగా కాటన్ మిల్లు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడం తో మృతి చెందాడు. ఈ వ్యక్తి కి సంబంధించిన వివరాలు లేవని, మృతదేహం పరిగి ప్రభుత్వ ఆసుపత్రి నందు కలదు ఎవరైనా గుర్తుపట్టిన యెడల పరిగి పోలీస్ వారిని 8712670041ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## బి.సి పొలిటికల్ జెఎసిఅడ్డాకుల మండల కన్వీనరుగా కొత్త శ్రీను ముదిరాజ్ నియామకం



అడ్డాకుల, మార్చి 14 (ప్రజా జ్యోతి)

బిసి పొలిటికల్ జెఎసి అడ్డాకుల మండల కన్వీనరుగా కందూర్ గ్రామానికి చెందిన కొత్త శ్రీను ముదిరాజ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డాకుల మండల కేంద్రంలో రాచాల చేతుల మీదుగా కొత్త శ్రీను నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్త శ్రీను మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానని అన్నారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకము ఉంచి మండల బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగంధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి నాయకులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– కూకట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద అల్పాహారం పంపిణీ చేసిన జనసేన నాయకులు**



కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల పండగ హెూలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కాలనీ వాసులు, శ్రేయోభిలాశుల మధ్య డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత కామదహనం చేసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందబంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ కామ దహణంలో మనలోని ఈర్ష ద్వేషం అసూర్యను దహిపంపజేసి హెూలీ పండుగతో కొత్త ఉత్సహంతో ప్రేమ అనురాగం ఆప్యాయతలమధ్య నూతన ఉత్సహంతో హెూలీ పండుగ సహజ సిద్ధమైన రంగులతో జరుకోవలని వారు అన్నారు. కాలనీ వాసుసులు, కుటుంబసభ్యుల మధ్య జెరుకోవడం అందంగా ఉన్నదని వారు అన్నారు.

## హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి..!

**– హెూలీ సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉమా దేవేందర్ ముదిరాజ్**



నందిగామ, మార్చ్ 14(ప్రజాజ్యోతి):

హెూలీ పర్వదినం సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీలో హెూలీ సంబరాల్లో కౌన్సిలర్ ఉమా దేవేందర్ ముదిరాజ్ పాల్గొని హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూలీ పండుగ ప్రత్యేకమైనదని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):



మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ కంకర బీరప్ప ఆధ్వర్యం లో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పని చేస్తున్నారు. అందువల్ల ఎండలు బాగా ఉన్నందున ఉపాధిహామీ కూలీలు ఎలాంటి అవస్థలకు గురి కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఒఆర్ఎస్ ప్యాకెట్స్ ని పంచడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు మా పై అధికారులు మాకు అందించిన వెంటనే కూలీలకు అందిస్తామని వారు అన్నారు.

# భాధిత కుటుంబానికి అండగా యూత్ కాంగ్రెస్

రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొడ్డు భాస్కర్ వయస్సు (30) గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచ్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు సిందం శశికాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బొడ్డు భాస్కర్ ఇంత చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. భాదిత కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు సినియర్ నాయకుడు సత్తుగారి కిష్టారెడ్డి, గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తుడుం ప్రశాంత్, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తుడుం ఇంద్రకరణ్, కొంగరి శ్రీనివాస్,మాసనపల్లి యాదగిరి, ప్రభాకర్ తదితరులున్నారు.



# బషీరాబాద్ మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు



**– హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, ఎస్ఐ పి శంకర్**



బషీరాబాద్ మార్చి14 ప్రజా జ్యోతి

హెూలీపర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలోనావల్గా, దామర్చేడ్, మైల్వార్, ఎక్మాయి, మంతన్ గౌడ్, అల్లాపూర్, నీళ్ల పల్లి, జీవన్గి గ్రామంలో ఎస్సీ కాలనీలో యువకులు, చిన్నారులు, డప్పులతో ఇంటింటికి తిరుగుతూ డాన్సులు చేసుకుంటూ ఫుల్ జోష్ తో హెూలీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. పలు గ్రామాలలో లో యువకులు ముఖాలకు రంగులు పూసుకొని గల్లి గల్లి తిరుగుతూ కేరింతల కొడుతూ డాన్సులు చేస్తూ, హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున యువకులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ వారి నివాసం నందు మహిళలు యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డాన్సులు చేస్తూ హ్యాపీగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. బషీరాబాద్ ఎస్ఐపి శంకర్ చిన్నారితో కలిసి హెూలీ సంబరాలు జరుపుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొల్చారంలో జోరుగా హెూలీ వేడుకలు



కొల్చారం (ప్రజాజ్యోతి )

హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు మండల కేంద్రం కొల్చారంలో యువత ఉత్సాహంగా సహజ రంగులు పూసుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కృత్రిమ రంగులతో వాతావరణంలో పర్యావరణ కాలుష్యం కాకుండా హెూలీ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ప్రకృతి సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ డిజే పాటలతో నృత్యాలు చేస్తూ హెూలీ వేడుకలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు ఉదయం నుండే ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆప్యాయత అనురాగాల మధ్య పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగలు ఐక్యతకు చిహ్నామన్నారు.



ఈ వేడుకలలో జూలకంటి సంఘమేశ్వర్, రాజగౌడ్, శేఖర్, ముత్యం ప్రవీణ్,మహేశ్వర్ రెడ్డి,నాగేందర్, ఆనంద్, శ్రీనివాస్, చెన్నయ్య,వై కృష్ణ,రాజిరెడ్డి, రాజేందర్ గౌడ్, కుమ్మరి నాగరాజు, శ్రీనివాస్, సంతోష్, హరీష్, రఘు, శ్రీనివాస్, అనిల్, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, నాగరాజు, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శివ కుమార్, ఉపేందర్, సుదర్శన్, వెంకటేష్, యాదగిరి, అశోక్, శ్రీధర్, రాజు, శ్రీశైలం, యశ్వంత్, స్వామి, శేఖర్, సత్యనారాయణ, సురేష్, నజీర్, శేఖర్,బాలరాజు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలోకి డ్వాక్రా సంఘాల మహిళలు!

**-వడ్డీ తక్కువ వసూల్ ఎక్కువ**
**-పర్యవేక్షణ లోపంతో గ్రామాలలో డ్వాక్రా మహిళల దుస్థితి**

తాండూర్ మార్చి 14 ప్రజా జ్యోతి :-



గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడం కోసం తక్కువ వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తూ పలు బ్యాంకుల ద్వారా మహిళ సంఘాలకు ఇందిరా క్రాంతి పథకం మానిటర్ చేస్తూ రుణ సదుపాయం కల్పిస్తుంది. పది మంది సభ్యులతో ఏర్పడిన గ్రూపులకు తక్కువ వడ్డీతో వాయిదాల పద్ధతిన చెల్లించేలాగున సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తుంది. ఈ వ్యవహారాన్ని అంతటినీ మానిటర్ చేయడం కోసం (ఐకెపి) ఇందిరా కాంతి పథకం ద్వారా కమ్యూనిటీ కోఆర్డినేటర్( సీసీ)లను నియమించారు. రుణాలు పొందిన సమయములో గ్రామంలో ఉన్న వి బి కే లు డ్వాక్రా మహిళలకు వచ్చే లోన్ డబ్బుల నుండి స్థానికంగా ఉంటున్న వి బి కే లు సంఘ సభ్యుల ద్వారా ముక్కు పిండి వసూలు చేసే ఆనవాయితీ కొనసాగుతున్నట్లు తెలిసింది. తాజాగా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలోని శ్రీకృష్ణ పొదుపు సంఘం సభ్యులకు తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రూ 20 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ఇందులో సభ్యులుగా ఉన్న పదిమందికి కూడా ఒక్కొక్కరికి రూ 2 లక్షల చొప్పున వ్యక్తిగత ఖాతాలో జమ చేశారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ గ్రామంలో ఇంతవరకు డ్వాక్రా సంఘాల ఖాతాలను రాయడం కోసం వి బి కే గా విధులు నిర్వహించిన వ్యక్తి బ్యాంకు ద్వారా అందిన లోన్ (రుణాన్ని)డబ్బుల పంపకాలు చేసే క్రమంలో ఒక్కొక్కరి ద్వారా వెయ్యి రూపాయల చొప్పున మొత్తం పదివేల రూపాయలు తీసుకోగా మరో రెండు వేల రూపాయలు పుస్తకాలు రాయడం కోసం అంటూ తీసుకున్నట్లు సంఘ సభ్యురాలు వివరించారు. ఇలా గ్రామంలో మొత్తం 50 పొదుపు సంఘాల వరకు ఉన్నట్లు సమాచారం. గత రెండు సంవత్సరాల క్రితం కూడా వినాయక పొదుపు సంఘానికి బ్యాంకు ద్వారా నాలుగు లక్షలలోను వచ్చిన సమయంలో కూడా ఒక్కో సభ్యురాలి ద్వారా రూ 5000 రూపాయలు తీసుకున్నట్లు చెప్పారు. ఇదే విధానం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా జరుగుతున్నట్లు పలు గ్రామాల డ్వాక్రా సంఘాల మహిళలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. డ్వాక్రా మహిళా సభ్యులకు తక్కువ వడ్డీకే లోను ఇప్పిస్తామనేది మాటల వరకే తప్ప మరేది లేదని చెప్తున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా అదనంగా వసూలు చేసే డబ్బులు లెక్క లేకుండా పోతుందని డ్వాక్రా సంఘాల మహిళలు ఆవేదనకు లోన అవుతున్నారు. ప్రభుత్వాలు మాత్రం డ్వాక్రా సంఘాల మహిళలను లక్ష అధికారులు చేస్తాం అంటూ గత ప్రభుత్వం డ్వాక్రా మహిళల పై ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డ్వాక్రా సంఘాల మహిళలను కోటీశ్వరులని చేస్తామంటూ వేదికల పైన ప్రసంగాలు చేస్తూ గట్టి హామీని కూడ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చారు . ప్రభుత్వాలు చెప్పినట్లు డ్వాక్రాసంఘాల మహిళలు లక్ష అధికారులుగా, కోటేశ్వర్లుగా అవుతారా లేదా ఇలాగే అప్పుల ఊబిలో కురుక్కుపోయి ఇబ్బందులకు గురవుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత రెండు సంవత్సరాల క్రితమే బుక్ కీపర్ ను తొలగించాం.. ఐకెపి ఎపిఎం ఆనంద్ కుమార్ డ్వాక్రా సంఘాల మహిళలు ఎవరు కూడా అదనంగా విబికేలకు డబ్బులు ఇవ్వవద్దని చెప్పారు. కేవలం బుక్కులు రాయడం కోసం ఒక్కో సభ్యురాలు ఏడాదికి 100 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు.

## గిరిజన తండాల్లో ఘనంగా హెూలీ సంబరాలు ప్రకృతి ఆరాధకులు గిరిజనులే

**- మూడావత్ గోవింద్ నాయక్**

నాగర్కర్నూల్, మార్చి 14 ప్రజా జ్యోతి

ప్రకృతి ఆరాధకులు గిరిజనులేనని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మూడవ గోవింద నాయక్ అన్నారు.హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని బిజినేపల్లి మండల పరిధిలోని గిరిజన తండాల్లో హెూలీ సంబరాలను జరుపుకునేందుకు చిన్న పీరు తాండల్లో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద నాయక్ శుక్రవారం హెూలీ ప్రత్యేక వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంతానికి ప్రత్యేక పుష్పాలు పూయడంతో సంబరాలు జరుపుటకు మానవులు విశేషంగా ప్రకృతికి తోడ్పాటు కావాలని,సప్తరంగుల ప్రకృతి ఇచ్చిన ప్రత్యేక పూలు ఇతర వస్తువులతో



కలుషితం లేని రంగులు తయారు చేసుకుని గిరిజనులు సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలు, పెద్దలు, వయో, లింగ భేదం లేకుండా గిరిజనులు పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

## ఉపాధ్యాయ సమావేశాలు అభ్యున్నతికి బాటలు వేయాలి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, మార్చ్ 14 ప్రజా జ్యోతి



ఉపాధ్యాయ సమావేశాలు అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించే తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇండ్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని డి ఈ ఓ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చేలా సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలలో ఈనెల 15వ తేదీన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలు సూచనలు అందజేయాలని ఉపాధ్యాయులను కోరారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా,పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ఒంటిపూట బడుల నిర్వహణలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలకు పాటించి అందించాలని మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి తనఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

## హెూలీ సంబరాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి , మార్చ్ 14 ,ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:-

జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం హెూలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకలను రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి.జి.ఆర్.ఎస్.ఏ) అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంచటమే కాకుండా, కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయి అని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు హెూలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగులలో తేడా లేకుండా అందరూ కలిసి ఆనందించడమే హెూలీ పండుగ ప్రత్యేకత అని వారు తెలియజేశారు. రంగుల జల్లులో ఉద్యోగులంతా మమేకమయ్యారు.

## శ్రీ చైతన్య కాలేజ్ చరకా భవన్ క్యాంపస్ లో అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, మార్చి 14 (ప్రజా జ్యోతి):

భౌరం పేట్ ఏరియాలో గల శ్రీ చైతన్య కాలేజ్ చరకా భవన్ క్యాంపస్‌లో శుక్రవారం రోజున అంతర్జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా అకాడమిక్ ప్రిన్సిపాల్ వీరబాబు ముందుగా స్టూడెంట్స్ కు ఈరోజు అంతర్జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 14 తేదీన అంతర్జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటాము. ఈ రోజు మ్యాథ్స్ యొక్క ఇంపార్టెంట్ గురించి అంటే మనిషి జీవితం లెక్కల తోనే ముడిపడి ఉందని, ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ ఎన్నో గణిత సమస్యలకు సులువైన పరిష్కారాలను కనుగొన్నారని మీరు కూడా కష్టపడి చదువుకొని సమాజపు డెవలప్మెంట్ కొరకు మంచి శాస్త్ర వేత్త లుగా గానీ, ఏ రంగంలో నైనా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో అడ్మిన్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేష్ నాగేశ్వర్, రాజ్ కుమార్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా హెూలీ సంబరాలు

**- మాజీ ఎం పి టి సి అనురాధ బాల్ రాం**



అల్లాదుర్గం మర్చి 14 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. మండల వ్యాప్తంగా ప్రజలు, హెూలీ సంబరాలు కుల మతాలకు అతీతంగా వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. హెూలీ పండుగ పరిష్కరించుకొని శుక్రవారం మండలంలోని ప్రతి గ్రామంలో ఏ వీధి చూసిన హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు యువతీ యువకులు, పెద్దలు, రంగుల్లో మునిగితేలారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కాన్సిరాం నగర్ కాలనీలో మాజీ ఎంపిటిసి అనురాధ బలరాం ఆధ్వర్యంలో మహిళలు , రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ, అంగరంగ వైభవంగా హెూలీ పండుగ జరుపుకున్నారు.అలాగే కాలనీలో యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హెూలీ జరుపుకుంటూ కాలనీలో సందడి చేశారు. మండల పరిధిలోని చిల్వర్,బహిరన్ దిబ్బ గ్రామాలల్లో యువ నాయకులు హెూలీ వేడుకలు జరుపుకున్నారు . చిన్న పెద్ద తేడా లేకుండా యువకులు, చిన్నారులు రంగులు చల్లు కుంటూ, హెూలీ శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఘనంగా హెూలీ పండుగ నిర్వహించారు.

## హెూలీ రంగుల కేళి

**- వృత్తి సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు**

**- హెూలీ పండుగ వేడుకలను ఆస్వాదించిన యువత**





నాగర్ కర్నూల్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

హెూలీ పండుగ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున నుంచి వివిధ కులవృత్తుల సంఘాలు కుల సంఘాల, గిరిజన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలను చిన్న పెద్ద తారతమ్యభేదం లేకుండా ఒకరినొకరు వివిధ రకాల కలర్లను చల్లుకుంటూ, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని తాలుకాలలో హెూలీ పండుగ వేడుకలను, ప్రత్యేకంగా యువత హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలంలో హిందూ బంధువుల ఆధ్వర్యంలో హెూలీ ప్రత్యేకతను చాటుకునే విధంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రతినిధులు, యువత ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హెూలీ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**- డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని అధికారులకు సూచనలు చేసిన**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి ,మార్చ్ 14, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

హెూలీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ పరితోష్ పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటు విధులను నిర్వర్తించాలని సూచించారు. పట్టణం లోని ప్రధాన కూడళ్లను పరిశీలించి, ప్రమాదాలు చోటు చేసు కోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తూ... ఉండాలని తెలియజేశారు. హెూలీ సందర్భంగా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని ఇతరుల అనుమతి లేకుండా రంగులు పూయడం లాంటివి చేయకూడదన్నారు. వాహనదారుల పై రంగులు వేయడం లాంటివి చేయకూడదని తెలిపారు. హెూలీని పురస్కరించుకొని యువత తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కదలికలను గమనించాలని తెలియజేశారు. వాగులు చెరువులు నదులలోనికి ఈత రానివారు వెళ్లకపోవడం శ్రేయస్కరమని ఎస్పీ తెలియజేశారు.

# బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి.

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలం పల్లి ఆనందం.**



మోమిన్ పెట్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి)

ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి కెసిఆర్ పరువు తీస్తున్నావు. దళితులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలి. నవ తెలంగాణ మోమిన్‌పేట్ అసెంబ్లీలో గౌరవ స్పీకర్ గారిని ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని అన్నారు లేని పక్షంలో జగదీశ్వర్ రెడ్డిని బయట తిరగనియం పది సంవత్సరాల మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి కూడా తెలియదా మూరుడిగా మాట్లాడడం తగదు మర్యాదగా క్షమాపణ చెప్పని ఎడల ఎట్టిపరిస్థితుల్లో బయట తిరగనియ్యమని హెచ్చరించారు.మర్యాదగా క్షమాపణ చెప్పాలి వారి విర్రా విగుడు తనానికి జనాలు బుద్ధి చెప్పినా తెలివి రాలేదు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారు నోరు అదుపు లో ఉంచుకొని మాట్లాడాలి అని హెచ్చరించారు

# జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం వెంటనే రద్దు చేయాలి

**- వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**

బషీరాబాద్ మార్చి14 ప్రజా జ్యోతి

అసెంబ్లీలో జరిగిన వ్యవహారంపై వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ని గౌరవించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని ఆయనను కించపరిచే విధంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఇలాంటి వ్యవహారం జరగడం చాలా బాధాకరం ఒక దళిత వర్గానికి చెందిన స్పీకర్ గారిని కనీస సభ మర్యాద పాటించకుండా కించపరిస్తూ అహంకారంగా మాట్లాడడం అంకిత జ్ఞానం లేకుండా వ్యవహరించడం దారుణం సీనియర్ శాసనసభ్యుడు అయ్యుండి అసెంబ్లీలో ఇలా ప్రవర్తించడం భావ్యం కాదు ఈ ప్రవర్తన వల్ల మొత్తం తెలంగాణ సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాల నుకుంటున్నారో చెప్పాలి ఇలాంటి వారిని సభ నుండి సస్పెండ్ చేయడం కాదు సభ్యత్వమే రద్దు చేయవల సిందిగా కోరుకుంటున్నాం అదే విధంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు కూడా జగదీశ్వర్ రెడ్డికి వత్తాసు పలకడం ఆపి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను కోరుచున్నాము లేనియెడల మీ పార్టీకి ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగం పైన గౌరవం లేదని ప్రజలు గ్రహిస్తారని అని పేర్కొన్నారు. లేనియెడల స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు.



# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో సీసీ రోడ్డు నిర్మాణం

**- సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**



తొగుట మార్చ్ 14( ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని గుడికందుల గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే నిధులతో కాలనీలో 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని సోసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు అన్నారు. గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో బుస్సాపూర్ నుండి గుడికందుల వరకు బీటీ రోడ్డు నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు.గతంలో ఈ రోడ్డు అందుబాటులో లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.దీంతోపాటు గుడికందుల నుండి వరదరాజు పల్లి వెళ్లే బిటి రోడ్డు రెన్యూవల్ కోసం 1.80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.గత ప్రభుత్వంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గుడికందుల గ్రామంలో ఎమైనా పనులు మిగిలి ఉంటే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బైరాగౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ప్రకాష్, లావణ్య, సంతోష, వెంకట్, రాములు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు

రాయపోల్/ దౌల్తాబాద్ మార్చి 14 ప్రజా జ్యోతి:

బాల్య దశ నుండే విద్యార్థులకు, యువకులకు దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, నైతిక విలువల పైన అవగాహన కోసమే సాంస్కృతిక వేడుకలు నిర్వహిస్తారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూలీ సంబరాలలో సంతోషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటారని పిల్లలు మంచి మార్గంలో నడిచి భవిష్యత్తులో గొప్ప గొప్ప స్థాయిలో ఎదగాలంటే వారికి బాల్య దశ నుండే సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువల నేర్పించాలని ఆ బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైన ఉంటుందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు, యువకులకు నేర్పిస్తూ కష్టపడి చదివే తత్వాన్ని ఏర్పర్చాలని సూచించారు. విద్యార్థులు యువకులు అందరు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు అందించాల్సిన గురుతర బాధ్యత మన మీద ఉందని, ఉత్తమ లక్షణాలు



గల విద్యార్థులు తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హెూలీ పండుగ సందర్భంగా అందరం కలిసి ఉల్లాసంగా రంగులు చల్లు కుంటూ ఆనందంగా గడిపామన్నారు. అలాగే అందరూ హెూలీ సంబరాల్లో సహజ రంగులు మాత్రమే వాడాలని, రసాయన రంగులు వాడకూడదు అన్నారు. అవి ఆరోగ్యానికి హానికరం అని తెలిపారు.

# ప్రజలందరికీ హెూలీ పండగ శుభాకాంక్షలు.

– మాజీ ఎమ్మెల్యే, మహా రెడ్డి భూపాల్ రెడ్డి



కల్హే ర్. 14. మార్చ్ ప్రజా జ్యోతి..

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలం కేంద్రం ఖానాపూర్ (కే) గ్రామంలో శుక్రవారం జరిగిన హెూలీ వేడుకలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అభిమానులకు అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. సొంత గ్రామంలో ఎమ్మెల్యే గారి వెంట యువత పెద్ద ఎత్తున హెూలీ పండగ వేడుకలను కలిసి జరుపుకొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మహారెడ్డి రోషన్ రెడ్డి, ప్రశాంత్.సాగర్ వేడుకల్లో పాల్గొన్నారు.

# చిన్న వయసులో యువకుడు మృతి చెందడం చాలా బాధాకరం

రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి:

యుక్త వయసులోనే గుండెపోటుతో వికలాంగుడైన బొడ్డు భాస్కర్ మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు భాస్కర్ గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బొడ్డు భాస్కర్ గతంలోనే రోడ్డు ప్రమాదానికి గురై ఎడమకాలు తీసివేయడం జరిగిందని అప్పటినుంచి వికలాంగుడైన భాస్కర్ కుటుంబ సభ్యుల మీద ఆధారపడి జీవిస్తున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో భాస్కర్ మరణించడం చాలా బాధాకరణం. భాస్కర్‌కు భార్య లావణ్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. అసలే పేద కుటుంబం ముగ్గురు చిన్న పిల్లలను పోషించడం లావణ్యకు తలకు మించిన భారంగా మారింది. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ



తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, కొంగరి శ్రీనివాస్, మాసాన్ పల్లి యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎబినేజర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిసరాలో ఎబినేజర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇన్చార్జి మోహన్ మరియు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు. పోలీస్‌లు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, రామ్ నారాయణ, సుదర్శన్, నర్సింలు, ప్రసాద్ ,బాలు, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు

రాయపోల్ మార్చి 14 ప్రజా జ్యోతి

హెూలీ పండుగ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హెూలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే రసాయనిక రంగులను చాలావరకు నిషేధించారు. కేవలం ప్రకృతి సహజ రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూలీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రంగుల పండుగ హెూలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై,కుటుంబ సభ్యుల, బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగ. ఈ హెూలీ పండుగ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ రోజున జరుపుకుంటారు. గ్రామాలలో కాముని దహనం నిర్వహిస్తారు. హెూలీ



పండుగ సందర్భంగా రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో, సంతోషంతో గడుపుతూంటారు. ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత రుతువుకు స్వాగత సన్నాహమే హెూలీ పండుగ. హెూలీ పండుగ పెద్ద వాళ్ళకు భక్తిని పంచుతూ, చిన్నారులకు, యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను పంచిపెడుతోంది. కాబట్టి ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటారు.

# ఘనంగా హెూలీ సంబరాలు

– మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి)

సంబరాలు ఘనంగా నిర్వహించారు హెూలీ పండుగ ముందు రోజు మోమిన్ పేట్‌లోని ప్రధాన కుడల్ల వద్ద కాముని దహనం నిర్వహించారు హెూలీ పండుగ సందర్భ ంగా చిన్నారులు పెద్దలు



కలిసి రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుద్దెడలో ఘనంగా హెూలీ సంబరాలు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :



మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో హెూలీ వేడుకలను మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ చిన్నారులతో సహజ రంగులు చల్లుకుంటూ హుషారుగా గడిపారు. ఆటపాటలతో కేరింతలతో సందడి చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ..ఈ హెూలీ అందరి జీవితాల్లో సరికొత్త సంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హెూలీ పండుగ సంబరాలు



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

హెూలీ పండుగను చిన్నారులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాలను వ్యక్తం చేశారు. కుల మతాలకు అతీతంగా శాంతిని సౌభ్రాతృత్వాన్ని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే పండగ, హెూలీ పండుగ ఈ సందర్భంగా అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



మల్లంపేట్ మార్చి14(ప్రజా జ్యోతి):

దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలో గల మహేశ్వరం కాలనీ లో శుక్రవారం రోజున హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తెలుగు వారందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలసి ఒకరి పై ఒకరు కలర్స్ చల్లుకుంటూ, వాటర్ పోసుకుంటూ సంతోషంగా హెూలీ పండుగ ను జరుపుకున్నారు. అంతే కాకుండా సన్నిహితులను, బాంధవ్యాలను కలుపుకొని పోవడానికి మంచి పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కాలనీలో హెూలీ పండుగ సంతోషంగా అందరం కలిసి జరుపుకుంటాము అని అన్నారు.

## చాలా బాధాకరం



తొగుట మార్చ్ 14( ప్రజా జ్యోతి):

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బెజ్జనమైన కిష్టయ్యగ కుమారుడు ప్రశాంత్ (28) రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం.. ఈరోజు సాయంత్రం ద్విచక్ర వాహనం మీద వెంకట్రావుపేట శివారులోని క్యాస భూమానంధం వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవ శాత్తు చెట్టుకు డీ కొట్టాడు.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్ ను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.. చిన్న వయసులోనే ప్రశాంత్ అకాల మరణం చెందడం జీర్ణించుకోలేక పోతున్నాము. ప్రశాంత్ కు భార్య వర్షిణి తో పాటు, కుమార్తె శన్విక కుమారుడు శశాంక్ ఉన్నారు..గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో వారి కుటుంబాన్ని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు.. ప్రశాంత్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు : నూనె కుమార్

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజా గొంతుక మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ తప్పుడు ప్రసంగం పై ప్రశ్నించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయించడం సిగ్గుచేటని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ శాసన సభ, మండలి సభ్యులు అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నారని, సమాధానం చెప్పలేక ఇలాగే సస్పెండ్ చేస్తామంటే తెలంగాణ సమాజం చేతులు ముడుచుకొని కూర్చోదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు వెంటనే జగదీశ్వర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీకి క్షమాపణ చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో యావత్



తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని గద్దె దించేదాకా నిద్రపోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షుడు పాతకోటి లింగం, గౌడ సంఘం జిల్లా నాయకులు సాదుపల్లి కనకసేన గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ముగ్దుమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వసించారు.

చిన్నకోదూర్ ,మార్చి 14 (ప్రజా జ్యోతి):

చిన్నకోదూర్ ,మార్చి 14 (ప్రజా జ్యోతి):మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మండల పరిధి కమ్మర్లపల్లి ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వసించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదవ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగింది. విద్యార్థుల చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, పాఠశాల అన్ని రంగాల్లో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతుందని అందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చాలా కష్టపడి మీ అందరికీ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు కావున గ్రామంలో ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని తెలియజేశారు.ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య విద్యార్థులకు అందుతుంది .సమాజ సహకారంతో గ్రామంలో పాఠశాల ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.రోజు ఇంత ఘనంగా పాఠశాల యాన్యువల్ డే ను జరుపుకుంటున్నాందుకు సంతోషంగా ఉందని. టీచర్ల. విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఉన్నవని తెలిపారు. పాఠశాల ఏ విషయంలో కూడా తీసి బోదని మంచి బోధన




విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అన్ని రకాలైనటువంటి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహిస్తున్నామని అందుకు నిదర్శనం అన్యువల్ డే లో విద్యార్థులు చూపుతున్న ప్రతిభను చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ .భాస్కర్, రాజు ,ఉపాధ్యాయులు రామకృష్ణ రేణుక, దీప్తి ,మమత ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న , మాజీ ఎస్ .ఎన్. సి. చైర్మన్ యాదగిరి , మాజీ సర్పంచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా హెూరెత్తిన హెూలీ సంబరాలు





యాలాల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి

యాలాల మండల కేంద్రంలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంబరాలు మిన్నంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వీధి వీధినా ఇంద్రధనస్సు రంగులతో సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలు చూపరులను కట్టిపడేశాయి. స్థానిక హనుమాన్ దేవాలయం లో పూజా కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం హెూలీ వేడుకలను వారు ప్రారంభించారు. వీధి వీధినా భారీ డప్పు చప్పులతో కాన్వాయ్ తో హెూలీ సంబరాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పార్టీలకతీతంగా హెూలీ సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి పండుగను ఇలాగే సాంప్రదాయ బద్ధంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందాల నడుమ అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ఈ సందర్భంగా



ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు సిద్రాల శ్యాం ప్రసాద్, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ గొల్ల శ్రీనివాస్, నాయకులు శేఖర్ చారి పాండు గౌడ్, యాదయ్య, నరసింహులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## సమకాలీన పరిజ్ఞానం అవసరం సామాజిక నాయకురాలు పివిపి అంజలి కుమారి

జడ్చర్ల : మార్చి 14 (ప్రజా జ్యోతి)

ప్రవేశ పరీక్షల్లో రాణించాలంటే సమయపాలన ఎంతో ముఖ్యమని సీనియర్ సూపరింటెండెంట్, రాష్ట్ర సి ఎస్ సి కోర్టు హైదరాబాద్, సామాజిక నాయకురాలు పీవీపీ అంజలి కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యం, సాధించాలన్న తపన, భిన్నమైన ఆలోచనలు ఉంటే అనుకున్నది అనుకున్నట్లు సాధించవచ్చున్నారు. ముందు చదువు గొప్పతనం ఏమిటో గుర్తించుకో వారన్నారు. ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో పాటు బాషా నైపుణ్యాలు, బావ వక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. హైదరాబాద్ ఎస్ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ వేమూరి రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావం, పట్టుదలతో కృషి చేస్తే ఏరంగంలోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు. లక్ష్యం లేకుండా గమ్యం చేరుకోలేమన్నారు.



విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని దిన్ని సాదించేందుకు ప్రత్యేక ప్రణాళికతో చదవాలన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ ఉన్న, క్రమశిక్షణతో సాధన చేస్తేనే ఇశించిన ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మన సేవా సమితి అధ్యక్షులు వేణుగోపాల్, తభస్సు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్రమశిక్షణ విజయానికి పునాది మాంటిసోరి పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాష్

అలంపూర్, మార్చి 14(ప్రజా జ్యోతి) :

విద్యార్థుల క్రమశిక్షణ వారి విజయానికి పునాది అవుతుందని మాంటిసోరి ఉన్నత పాఠశాల డైరెక్టర్ కే.ఎన్.వి.రవి ప్రకాష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని ప్రతిష్టాత్మక మాంటిస్సోరి పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు "అల్ విదా" పేరుతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కీర్తిశేషులు కళ్యాణం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో విద్యార్థుల కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రవేశం పొందిన మొదటి తరగతి నుంచి పదవ తరగతి వరకు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించిన విద్యార్థుల ను ప్రత్యేకంగా సన్మానిస్తూ మెమెంటోలు, కానుకలు అందజేశారు. 2024-25 విద్యాసంవత్సరంలో "బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్", "అకాడమిక్ ఎక్సలెన్స్" పురస్కారాలను విద్యార్థులకు అందజేసి శాలువాతో సత్కరించారు.విద్యా మేధస్సును చాటిన విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా రంగంలో అపూర్వ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ప్రత్యేకంగా సత్కరించారు.వీడ్కోలు వేడుకల రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా సాగాయి. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో, గీతాలతో, హాస్యభరిత స్కిట్లతో ఆహూతులను విశేషంగా




అలరించారు. వీడ్కోలు పాట విద్యార్థుల హృదయాలను హత్తుకుని, భావోద్వేగ భరితంగా మారింది. ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మాట్లాడుతూ "బాల్య జీవితం అనేది మధురస్మృతులతో నిండినదిగా నిలుస్తుందని, ఇది తిరిగి రాని సమయం కావున, విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, అహర్నిశలు శ్రమించి సాధించుకోవాలన్నారు. పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ "క్రమశిక్షణయే విద్యార్థుల జీవిత విజయానికి పునాది అని తెలిపారు. విద్యార్థులు తమ కృషితో ఉత్తమ ఫలితాలను సాధించి, గర్వించదగ్గ వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆశీస్సులు విద్యార్థులపై సదా ఉండాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, విజయవంతంగా ముగించారు.

# మాంటిస్సోరి పాఠశాలలో హోళి పండుగ





అలంపూర్, మార్చి 14(ప్రజా జ్యోతి) :

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం హోళి వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, హోళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఉల్లాసభరితంగా రంగుల తోరణాల మధ్య పరస్పరం రంగులు చల్లుకుంటూ హర్షధ్వానాలతో హోళి ఉత్సాహాన్ని మరింత పెంచారు. వారి ఆనందోత్సాహాన్ని గమనించిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కూడా విద్యార్థులతో కలిసి హోళి పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. ఎన్.వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ సేంద్రియ రంగుల వినియోగం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే మేలును విద్యార్థులకు వివరించారు. రసాయనాలతో కూడిన రంగులు ఆరోగ్యానికి హాని కలిగించవచ్చని, సహజసిద్ధమైన రంగులను మాత్రమే వినియోగించు కోవాలని సూచించారు. హోళి పండుగ అనుబంధాన్ని, సామాజిక సమైక్యతను బలపర్చే గొప్ప సంస్కృతిపరమైన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు ఉపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని, సంబరంగా హోళి వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు హోళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులకు సంప్రదాయ విలువలు, సంస్కృతిని తెలియజేయడమే లక్ష్యంగా ఇటువంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.

## మండలంలోని ఘనంగా హోలీ సంబరాలు



తొగుట మార్చ్14 (ప్రజా జ్యోతి ):

మండలం కాన్గల్ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని చిన్న పెద్దలు అందరూ కలిసికట్టుగా రంగులతో కోలాటం ఆడుకుంటూ ఉట్టి కొట్టి మరీ చాలా సంతోషంగా హోలీని జరుపుకోవటం జరిగింది. గ్రామంలోని రైతులు పాడిపంటలతో చల్లగా ఉండాలని ఈ సంవత్సరం కూడా కాలం మంచిగా అయ్యి రైతన్న ఆనందంగా ఉండాలని రైతు లేనిదే రాజ్యం లేదు అన్న విషయాన్ని గుర్తించేసుకొని గ్రామ ప్రజలు అందరూ బాగుండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆటపాటలతో గ్రామంలోని యువకులు ఎంతో ఉత్సాహంగా రంగు రంగుల హోలీ పండుగను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు

రాయపోల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి



రాయపోల్ మండల కేంద్రంలోని శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా సంబంధం లేకుండా అందరూ కలిసి ఒకరి పై ఒకరు కలర్స్ చల్లుకుంటూ, హోలీ పండుగను సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు.ఈ పండుగ వల్ల సంబంధాలు, అనుబంధాలు ఎక్కువ అవుతాయని , మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు

## కొడిపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు





కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 14

మండల కేంద్రమైన కొడిపల్లి లో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఆనందంతో చిందులేస్తూ యువకులు రోడ్లపైకి వచ్చి కలరు ఒకరు పై ఒకరు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పోల నవీన్ కుమార్ దశరథ్ గౌడ్ కిషోర్ గౌడ్ దుర్గేష్ తిరుమలేష్ మల్లేశం రాజశేఖర్ మురళి నాయక్ నవీన్ కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడలను మానుకోవాలి.

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.**

**ధారూర్ మర్చి 14(ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీలో ప్రశ్నించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ని ఉద్దేశ పూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని, ప్రభుత్వం ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా నియంతృత్వ పోకడల ను అనుసరిస్తోందని ఆరోపించారు.

## పండుగ రోజు కూడా రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్.**



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలను విని రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం మీకు ఎంతవరకు న్యాయం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాయిన్ మాట్లాడుతూ గతంలో మీరు 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపించారు అప్పుడు ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారు, తెలంగాణ రాష్ట్రానికి తెలుసు అట్లాగే నియంత్రణ పాలన మీరు కొనసాగించారు, ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. అట్లాగే ఈరోజు మీరు వేస్తున్న ఈ గంతులు ఆ పాటలు ఇటువంటి శాస్టల్ వల్లనే మిమ్మల్ని ప్రజలు ప్రభుత్వం నుండి బయటకు పడేశారు. ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు ప్రతిపక్షం కాబట్టి ప్రజల సమస్యలను ప్రజాపాలన ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాలని ఇంకొక సారి రాష్ట్ర ముఖ్యమంత్రి ని అలాగే మిగతా మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదు అని అన్నారు.

## హుస్నాబాద్ లో హెూలీ పండుగ సంబరాలు

**హుస్నాబాద్, మార్చి 14 (ప్రజా జ్యోతి):**



హుస్నాబాద్ పట్టణంలో హెూలీ పండుగ సంద ర్భంగా శుక్రవారం ఘనం గా సంబరాలు నిర్వహించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా సహజ సిద్ధమైన రంగుల తో ప్రతి ఒక్కరూ హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు హెూలీ సంబరాలలో భాగంగా నృత్యాలు చేశారు. స్థానిక సీఐ కొండ్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్ పట్టణ ప్రజలతో కలిసి సంబరాలలో ఫ్రెండ్స్‌తో పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణ**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 14**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎన్ ఎమ్ ఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కౌడిపల్లి లో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో నీలం మధు భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నీలం మధు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ ముదిరాజ్ మాటూరు శాఖయ్య , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేశం రాములు ముదిరాజ్ గాదే రాయగిరి, రామాంజనేయులు, నర్సింలు తాటి ఆంజనేయులు, గుండు వెంకటేష్ ,రామకృష్ణ, పామ్ శేఖర్, నాయిని కృష్ణ గౌడ్ , పొచయ్య , గోవిందుపల్లి రాజు బిక్షపతి భారీగా తరలివచ్చిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# శివ్వంపేట మండలంలో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు

**- అన్ని గ్రామాల్లో బందోబస్తు నిర్వహించిన శివ్వంపేట పోలీసులు**

**శివ్వంపేట ప్రజా జ్యోతి మార్చి 14**



తెలంగాణ ప్రజలు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూలీ పండుగలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు హెూలీ పండుగ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందుగానే కామ దహనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. హెూలీ పండుగ వేడుకల్లో పార్టీలకతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల్లో మీ ప్రజలు జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రమణ గౌడ్,జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, వారాల గణేష్,మల్లేష్ యాదవ్, ఈసారపు రాజు గౌడ్,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,మంజరి నాగభూషణం,మెతుకు మల్లేష్,బిజెపి మండల శాఖ అధ్యక్షులు పెద్దపులి రవి,ప్రముఖ వ్యాపారవేత్త గౌరెల్లి వెంకట నరసింహారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత స్వామి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్,దొడ్ల అశోక్,బాసంపల్లి కృష్ణ గౌడ్.బాసంపల్లి రామా గౌడ్.త్రినేష్ గౌడ్. హెూలీ పండుగ సందర్భంగా శివ్వంపేట మండలంలో పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా అన్ని గ్రామాలలో పెద్దలు చిన్నారులతో అన్ని గ్రామాలు రంగు రంగుల వెల్లువ తో కళకళలాడాయి. అన్ని గ్రామాల్లో హెూలీ పండుగ వాతావరణం నెలకొంది. హెూలీ పండుగ సందర్భంగా మండల తహసిల్దార్ కమలాద్రి,సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి,ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా.మండల విద్యాధికారి కే.బుచ్చా నాయక్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి,రవి,గౌరవ అధ్యక్షులు,ఇసు గారి మల్లేష్,జూనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాసంపల్లి నరసింహ గౌడ్,స్థానిక జర్నలిస్టులు మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది,

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి

**- పేటలో టిఆర్ఎస్ నాయకులు నిరసన**

**అందోలు, మార్చ్14 (ప్రజాజ్యోతి):**




మాజీ మంత్రి ఎమ్మెల్యే జీ. జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని జోగిపేటలో టిఆర్ఎస్ నాయకులు శు క్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం నాయకులు చాపల వెంకటేశం మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం ఈ రోజు జోగిపేట పట్టణంలో పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూని చేసి జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ విధించారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వేటు వేయడం సిగ్గు చేటన్నారు. జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు దాసరి దుర్గేశ్, ఖాజా పాషా, రొయ్యల సత్యం, పరిపూర్ణం, లక్ష్మణ్, ఖలీల్, రఫీక్, బబ్లూ, నదులపుర్ మోగులయ్య, మణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడాపై వివక్ష చూపుతున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి.

**- వారం రోజులుగా కరెంటు వీదిలైట్స్ లేక చీకటిలో మగ్గుతున్న మున్నూరు సోమరం.**

**- ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న దళిత బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వాలి.**

**- సిపిఎం డిమాండ్.**

ధారూర్ మర్చి 14(ప్రజా జ్యోతి)

భారత కమ్యూనిస్టు పార్టీ మార్బిస్టు (సిపిఎం) పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండల పరిధిలోని మున్నూరు సోమవారం గ్రామాలలో సమస్యలు తెలుసుకునేందుకు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి యాదయ్య, దశరథ్లు మాట్లాడుతూ మున్నూరు సోమారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దళితవాడపై వివక్ష చూపుతున్నారాని గ్రామంలో మురుగు కాలువలు సక్రమంగా లేవని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని రెండు రోజులకు ఒకసారి తాగే నీరు వస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఫరెస్ట్ భూములలో అనేకమంది దళిత బడుగు బలహీనవర్గాలు సాగులో ఉండి పంటలు పండించు కుంటున్నారని ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్లు నిర్మించుకునేందుకు 10 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలని కొత్త పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుందని స్మశాన వాటికకు దారి కరెంటు వాటర్ సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు అద్వానంగా తయారైనవని వెంటనే రోడ్లు వేయాలి. ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి పనిముట్లు ఇవ్వాలి. పనిదినాలు 200 రోజులు కల్పించి రోజుకు 600 చొప్పున ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని రేషన్ కార్డులు లేని



50 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని నేటికీ ఈ ప్రభుత్వం 6 రు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని మహిళలకు 2500 రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు. రైతులందరికీ రైతు రుణమాఫీ రైతు భరోసా వెయ్యాలని భూమిలేని పేదలు 21 కుటుంబాలు ఉన్నారని వాళ్ళందరికీ ప్రభుత్వం భూములు పంపిణీ చేయాలని ఉచిత గ్యాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్, లైబ్రెరీ ఏర్పాట్లు చెయ్యాలి లేనిచో పోరాటాలు చేస్తామన్నారు. దళితవాడ పై వివక్ష చూపుతున్న పంచాయతీ కార్యదర్శి పై ఉన్నతాది కారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సోమారం గ్రామ సిపిఎం కార్యదర్శి యాదయ్య.నాయకులు దశరథ్. జంగయ్య. నర్సింలు. రామచెందరయ్య. బైండ్ల శ్రీనివాస్. అనంతయ్య. రమేష్. నగేష్. బాబు. ఆనందం. శ్రీనివాస్. బందయ్య. జంగాయ్య, వెంకటయ్య నల్లోల్ల నర్సింలు, లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా గ్రామాల్లో హెూలీ సంబరాలు

**- తీరొక్క రంగులతో హెూలీ పండుగ శుభాకంక్షలు**



యాచారం, మార్చి 14 (ప్రజాజ్యోతి):

పెద్దలు, చిన్నలు తేడా లేకుండా అనురాగం, ఆప్యాయత ఉట్టి పడగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు ఒకరికొకరు తీరొక్క రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపు కుంటూ శుక్రవారం హెూలీ వేడుకల్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే పిల్లలు పెద్దలు సంప్రదాయ బద్ధంగా వేడుకల్ని నిర్వహించారు. యువతపలు ప్రధానమైన కూడళ్లలో డీజే సౌండ్స్ ఏర్పాటు చేసి నృత్యాలతో సరదాగా గడిపారు. గ్రామాల్లో పిల్లలు ప్రతి ఇంటి ముంగిట రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగతో సందడి చేయాగా వారి ఆనందానికి అవధులు లేకుండా గడిపారు. పిల్లలు, యువకులు, పెద్దలు సహజసిద్ధమైన రంగుల్ని చల్లుకుని అంబరాన్ని అంటేలా వేడుకల్ని జరుపుకున్నారు. హెూలీ రంగులతో ప్రతి ఒక్కరి జీవితం కొత్తదనం సంతరించుకోవాలని ఆకాంక్షించారు. హెూలీ నేపథ్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసు కున్నారు. వేడుకల్లో నాయకులు, మహిళలు, పెద్దలు, చిన్నలు, యువకులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఉమెన్స్ రగ్బీ క్రీడా పోటీలు..

**- రాష్ట్రస్థాయి ఉమెన్స్ రగ్బీ క్రీడా పోటీల ను ప్రారంభిస్తూనే మేడ్చల్ MLA చామకూర మల్లరెడ్డి ..**

సికింద్రబాద్ .. కంటోన్మెంట్.14 (ప్రజా జ్యోతి)

బోయినపల్లిలోని కృష్ణ స్వామి ప్లే గ్రౌండ్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్రస్థాయి ఉమెన్స్ రగ్బీ పోటీలు ప్రారంభమైనవి . ఈ కార్యక్రమాన్ని కి మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్య తిధిగా ఫల్గుణి ఉమెన్స్ రగ్బీ క్రీడా పోటీలు ప్రారంభించారు, ఈ సందర్భంగా మల్ల రెడ్డి మాట్లాడుతూ గ్రామా స్థాయి నుంచి ఒలింపిక్స్కు బాలికలు ఎదగాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రగ్బీ లీగ్ క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. ఈ క్రీడకు యూవత వద్దనుండి మంచి స్పందన వస్తూ ఈ క్రీడా అభివృద్ధి చెందుతున్నదని అని అన్నారు, ఎంతో కష్టమైన్ ఈ క్రీడలో బాలికలు మహిళలు , పాల్గోవడం అభినందనీయం అని అన్నారు , ఈ క్రీడా పోటీలలో ప్రతి ఒకరు తమ నైపుణ్యాన్నాయి



ప్రదర్శించి గెలవాలని అన్నారు , అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆయన అన్నారు కార్యక్రమమంలో వివిధ ప్రాంతాల క్రీడాకారులు కోచ్లు , క్రీడాకారులు పాల్గున్నారు

# బెల్కటూర్ సమీపంలో అడవి జంతువు సంచారం

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు**

**- ఎలుగుబంటి, హైనా అనే దాని పైన నిఘా!**




తాండూరు మార్చ్ 14 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూర్ గ్రామ సమీపంలో ఓ అడవి జంతువు సంచరించినట్లు స్థానికులు చెప్తున్నారు. విషయం తెలుసుకున్న తాండూరు ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అక్కడ ఓ వీధి కుక్క అరుపులు చేయడంతో పాలీస్ యూనిట్ లో పనిచేస్తున్న కార్మికులు బయటికి వెళ్లి చీకట్లో గమనించగా ఓ జంతువు కనిపించినట్లు గుర్తించామని ఫారెస్ట్ అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. వీధి కుక్క పై అడవి జంతువు దాడి చేయడంతో కుక్క కింది దౌడ భాగానికి తీవ్ర గాయం అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై ఎలాంటి ఆనవాలు కనిపించలేదని ఫారెస్ట్ అధికారులు చెప్పారు. కుక్క పై జరిగిన దాడి ఘటనను పరిశీలిస్తే ఎలుగుబంటి, లేదా హైనా అనే దానిపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు తాండూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీదేవి సరస్వతి చెప్పారు. అడవి జంతువులలో ఎలుగు బంటి, హైనా రెండు జంతువులు కూడా బలమైనవిగా నిర్ధారించ వచ్చని చెప్పారు. దీంతో ఆ ప్రాంతం పై పూర్తిగా నిఘా పెట్టామని ఏ జంతువు అనేది నిర్ధారించడం కోసం కాలి ముద్రలు సిసి ఫుటేజీ ఉంటే మాత్రమే చెప్పగలమని వివరించారు.

# అంత రాగుల మాయం బోయిన్ పల్లి వ్యాప్తంగా హెూలీ ఈవెంట్లు .. DJ సౌండ్లు ..



**- మీడియా సమావేశం లో మాట్లాడుతున్న చైర్మెన్ మంజు గిరి..**

**- రంగ్ దే రెన్ డ్యాన్స్ హెూలీ వేడుకల్లో నృత్యాలు చేస్తున్న యువతి యువకులు...**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్.14(ప్రజా జ్యోతి)

సికింద్రాబాద్ , కంటోన్మెంట్ వ్యాప్తంగా రంగుల పండుగ హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్ద కలిసి రంగులు చల్లుకొని సరదాగా ఆటలాడారు. హెూలీ వేడుకలతో రోడ్లన్నీ రంగులమయం కాగా కనిపించాయి, ముక్యంగా సికింద్రాబాద్ గార్డెన్స్లో మహావీర్ ఇంటర్



నేషనల్ ఉడాన్ అద్వర్యం లో వీర సంజు గిరి పర్యవేక్షణలో మెహర్ రంగ్ దే హెూలీ ఈవెంట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల లో పిల్లలు, పెద్ద, యూవతి యూ కులలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో పాల్గోవ డానికి ప్రజలు పెద్ద సంక్యలో తరలి వచ్చారు. అన్నిరకాల స్టాళ్లను ఏర్పాటు చేసి ఈ ఈవెంట్లో పాల్గున్న ప్రతి ఒకరికి ఉచితంగా అన్నిరకాల వంటకాలను తిను బండారాను , కూల్ డ్రింక్స్ ను ఐస్ క్రీమ్లను అందించారు, ముక్యంగా రెయిన్ డాన్స్, ఆర్గానిక్ కలర్స్, చిన్నారులకు ప్రత్యక ప్లే గ్రౌండ్, DJ , నాన్ స్టాప్ మస్తీ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు . పాటలు, రెయిన్ డాన్స్, ఆర్గానిక్ కలర్స్తో చిన్న పెద్ద తేడాలేకుండా యూవతి యూవకులు పాటలకు స్టెప్పులు వేస్తూ కెరెంతలు కొడుతూ సందడిచేసారు. ఈ కార్యక్రమం అనుకున్న దానికంటే సక్సస్ కావడం అందాన్ని ఇచ్చింది అని ఇందుకు సహకరించిన పోలీసులకు , మీడియాకు , ప్రజలకు అందరికి ఈవెంట్ చైర్మెన్ వీర సంజు గిరి కృతతలు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు లభిస్తుంది

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి14(ప్రజా జ్యోతి)



కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని అందుకు తానే ఒక ఉదాహరణ అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చెందిన కొత్త కుర్మ యశ్వంత్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ తన నియామకాన్ని ఖరారు చేస్తూ ప్రకటన చేసిందన్నారు.ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి జీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తనపై నమ్మకంతో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో యువత ఎదురుకొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎంఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఏర్పడిన14 నెలల్లోనే సుమారుగా 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుంది అనేందుకు తానే ఒక నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# హయత్ నగర్‌లో ఘనంగా హోళీ పండుగ వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి14 (ప్రజా జ్యోతి)

పండుగ ఏదైనా వాటి పరమార్థం ఒక్కటే, మన అనుకునే10మంది ఒక దగ్గర చేరి ఆనందంగా గడిపేయడం. అందులో హోళీ పండుగకు ఉండే ప్రత్యేకతే వేరు,కుల మత భేదం లేకుండా చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఒకచోట చేరి హోళీ పండుగను ఘనంగా జరుపుకుంటారు. హోళీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని హయత్ నగర్‌లో మహిళలు,యువతి యువకులు, చిన్నారులు హోళీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కన్నుల పండుగగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువతి యువకులు కేరింతలు కొడుతూ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ హోళీ పండుగను జరుపుకోవడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఆ కాలనీకి చెందిన కొందరు చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేస్తూ హోళీ పండుగకు వన్నె తీసుకువచ్చారు. హర్షవర్ధన్, రిక్కీ, లక్కీ, ధనుష్, మనివర్ధన్, మనోజ్, చెర్రీ, తరుణ్,నాగశ్రీ, ఉమామహేశ్వరి,అక్షిత,మహి, మోక్ష, తను,తేజశ్రీ, హనీ, వర్షిత హోళీ వేడుకల్లో పాల్గొన్నారు.

# చిలుకూరులో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

- హోలీ సంబరాల్లో పాల్గొన్న గ్రామస్తులు యువకులు
- హోలీ పండుగ స్నేహానికి సంతోషానికి ప్రతీక

మొయినాబాద్ మార్చి 14 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల చిలుకూరు గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు హోలీ రంగుల కేళి అంటూ చిలుకూరు గ్రామస్తులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒక రంగులు చల్లుకుంటూ ఆనందంలో మునిగితేలారు. కొంతమంది యువకులు డాన్స్‌తో ఆకట్టుకు న్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు మంచిరేవుల శ్రీరాములు మాట్లాడుతూ హోలీ మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు లోతుగా పాతుకపోయిన శక్తివంతమైన పండగని చెడుపై మంచి విజయం సాధించిన రోజుఅని గ్రామ ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. యువకులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారని చిలుకూరులో శుక్రవారం నాడు హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి తెల్లవారు జాము నుంచే గ్రామవీధులలో యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి హోలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి రాముని దహన



కార్యక్రమంలో ప్రతివాడలలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో గ్రామస్తులు యువకులు గ్రామంలో పెద్దలు కులమతాలకు అతీతంగా తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారని అన్నారు.రంగుల పండుగ హోలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హోలీ నాడు గ్రామమంతా సుఖ సంతోషాలతో కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మత్స్యకార అధ్యక్షుడు యాదయ్య డబ్బా రాములు ముదిరాజ్, బిజెపి నాయకులు దర్గా నరేందర్ ,గరుగు రాజు ముదిరాజ్, వడ్ల కృష్ణ చారి,గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిరాగ్ షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్






(ప్రజా జ్యోతి) మార్చి 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. అనంతరం మహమ్మద్ అజార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. మన దేశం సర్వ కులాల సమ్మేళనం అని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు ఉపవాసాలు ఉండి అల్లా అనుగ్రహాన్ని పొందుతారని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, సయ్యద్ జాంగిర్ హుస్సేన్, ఎండి మాక్బుల్, ఎండి యూసుఫ్, ఎండి మన్నాన్,ఎండి అజార్,ఎండి మజార్ హుస్సేన్,ఎండి యూనూస్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఏంటమ్మాలే ఔట్సోర్సింగ్ కార్మికులు హోలీ పండుగ ఎంతో సంతోషంగా జరిపారు



శేర్లింగంపల్లి మార్చ్ 14(ప్రజా జ్యోతి )

శేర్లింగంపల్లి సర్కిల్ 20 ఎంటమాలజీ కార్మికులు హోలీ పండగ ఎంతో సంతోషంగా జరుపుకున్నామని కాలనీవాసులు చిన్నారులు మా పై రంగులు చల్లుతూ మమ్ములను ఎంతో సంతోషపరిచారు పిల్లలతో పాటు మేము ఎంతో సంతోషంగా హోలీ పండుగను కాలనీ చిన్నారులతో జరుపుకోవడం మాకు ఎంతో ఆనందకరమని వై రత్నం




అన్న సుందర్ రాజు అన్న మల్లేష్ సర్పింలు ప్రభు హరిదాస్ ముఖేష్. తోటి కార్మికులు కూడాహోలీ పండుగ ఎంతో సంతోషంగా జరుపు కున్నారని జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ కార్మికులు చెప్పడం జరిగింది శేర్లింగంపల్లి సర్కిల్ 20 నాలుగు యూనిట్లు ఔట్సోర్సింగ్ కార్మికులు హోలీ పండగ సంతోషంగా జరుపుకోవడం జరిగింది మాకు సహకరించిన మాపై అధికారులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియపరిచారు.

# నేటి నుండి ఒంటి పూట బడులు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

కొన సాగనున్నాయి.ఆ తరువాత జూన్ 12 వరకు వేసవి సెలవులు కొనసాగనున్నాయి.పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం ఒంటిపూట బడుల సమయాలు వేరుగా ఉన్నాయి.

ఒంటి పూట బడులు.........

రాష్ట్ర లో పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించారు.ఈ నెల 15వ తేదీ నుంచి రెండు రాష్ట్రం లో అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు అమలు కానున్నాయి.రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు.ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు.దీంతో,వేసవి సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు.తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలు ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది.తెలంగాణలోని అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని విద్యాశాఖ పేర్కొంది.నేటితో పదో తరగతి విద్యార్థులకు మాత్రం ప్రీ ఫైనల్ ఎక్సమ్స్ పూర్తవుతాయి.

టైమింగ్స్ ఇలా.......

ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు.తెలంగాణ లో ఉదయం 8:00 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి.పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న బడుల్లో మధ్నాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించేలా విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.



వేసవి సెలవులతో........

రంజాన్ మాసం కావటంతో ఉర్దూ మీడియం పాఠశాలలకు హాష్టళ్లకు ఇప్పటికే ఒంటి పూట బడులు అమల్లోకి వచ్చాయి.ఇక, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగ న్నాయి.ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావర ణ శాఖ కూడా హెచ్చరిస్తోంది.ఎండల తీవ్రతను గుర్తించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అవస రమైన నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే విద్యా శాఖ కు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులుగా ఖరారు చేసారు.రాష్ట్రం లో తిరిగి జూన్ 12వ తేదీ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.

21 నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు.......

ఇదేనెల 21నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలుండటంతో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు ఆన్లైన్లో ఉంచడం జరిగింది.పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం శుక్రవారం నుండి ప్రారంభం అవుతాయి.కాబట్టి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రభుత్వము 19 వ తారీఖు వరకు పూర్తి చేయనుంది.

# అక్రమ నిర్మాణంపై చర్యలేవి..?

**శేరిలింగంపల్లి మార్చ్ 14(ప్రజా జ్యోతి)**

శేరిలింగంపల్లి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో అంతులేని అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ భవన, కమర్షియల్ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చాలావరకు నోటీసులతో కాలాయాపన చేస్తున్నారు. దీంతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి ఇక్కడి అక్రమ నిర్మాణాలు. గల్లీ కో అనుమతుల్లేని అక్రమ నిర్మాణం వెలుస్తున్నా.. తమకేమీ తెలియదన్నట్టు వ్యవహిస్తున్నారు ఇక్కడి కొందరు అవినీతి అధికారులు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన అధికారులే ఆమ్యామాలకు అలవాటుపడి అటువైపు కనీసం తొంగి చూడటం లేదంటే అందులో ఎలాంటి అనుమానం లేదు. దీంతో రెచ్చిపోతున్న భవన, కమర్షియల్ షెడ్ల నిర్మాణదారులు అడ్డూ అదుపూ లేకుండా తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. హైదరాబాద్ నగర పరిధిలో భూములకు ఎక్కడ లేని విధంగా డిమాండ్ ఉండటంతో ఒక్క ఇంచు జాగా కూడా వదలకుండా అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతూ లక్షల్లో అద్దె వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. సదరు అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా తమకేమీ తెలియదన్నట్టు మొద్దు నిద్రలో ఉంటున్నారు ఇక్కడి టౌన్ ప్లానింగ్, నోడల్ అధికారులు. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం 'బేకర్స్ హార్వెస్ట్ కేఫ్' యాజమాన్యం నిర్మిస్తున్న 'ఆంధ్ర కాంటీన్' షెడ్డు నిర్మాణం. వివరాల్లోని వెళితే, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ %-% 20 గచ్చిబౌలి డెలాయిట్ కంపెనీ ఎదురుగా గల సర్వే నంబర్ 30 పార్ట్ లోని మీనాక్షి బాంబూస్ కమర్షియల్ బ్లాక్ ముందున్న 'బేకర్స్ హార్వెస్ట్ కేఫ్' యాజమాని అనుమతులకు విరుద్ధంగా ఆంధ్ర కాంటీన్ పేరుతో గత నెల 25 వ తారీఖు నుండి షెడ్డు నిర్మాణం కొనసాగిస్తూ స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులకు సవాలుగా మారాడు. విషయం తెలిసనా శేరిలింగంపల్లి




టౌన్ ప్లానింగ్ చర్యలు తీసుకోవాల్సింది పోయి ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై సూర్య చంద్ర ఎంటర్ప్రైసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కే. చంద్ర షేకర్ విషయాన్ని సవాలు చేస్తూ 'జీహెచ్ఎంసీ నుండి ప్లాన్ ప్రకారం తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగుతున్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ ఫిబ్రవరి 5 న రంగారెడ్డి జిల్లా సివిల్ జడ్జ్, కూకట్పల్లి వారి నుండి డాకెట్ ఆర్డర్ పొందారు. అయినా కూడా శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తరపు నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే విషయంపై ఫిబ్రవరి 25 న నిర్మాణదారుడు తీసుకున్న ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని సూర్యచంద్ర ఎంటర్ప్రైసెస్ తరఫు న్యాయవాది కె. శివ గణేష్ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటివరకు సదరు అక్రమ షెడ్డు నిర్మాణంపై ఎలాంటి చర్యలు లేవు. దీన్ని బట్టే అర్థమవుతుంది శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని. ఇక్కడి టౌన్ ప్లానింగ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ నిద్ర మత్తులో ఉన్నారని చెప్పటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. స్థానికంగా గల్లీకో అనుమతుల్లేని అక్రమ భవన నిర్మాణం, కమర్షియల్ షెడ్లు వెలుస్తున్నా సంబంధిత అధికారులు అంధకారంలో కూరుకుపోయి ఉన్నారంటే.. ఎంతలా అవినీతి అధికారులను లంచం అనే పెను భూతం వెంటాడుతుందో అని. ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణం చేపడుతున్న, ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం ఎంతటి కుబేరుడు చేసినా ఉపేక్షించకుండా తక్షణమే చర్యలు తీసుకుని కూల్చివేతలు చేసి, సదరు నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.